క్లుప్తంగా

అర్హులందరికీ ఇంటి పట్టాలు



మాట్లాడుతున్న ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి

కదిరి అర్బన్: మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్న అర్హులందరికీ భూసేకరణ చేసి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ డిప్యూటీ తహసీల్దార్ సునీత హేళనగా మాట్లాడుతూ అధికార దర్పం చూపిస్తోందని చాలా మంది ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అనంతరం పలు శాఖల ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. జెడ్పీటీసీ రాధాబాయ్, ఎంపీడీఓ అంజనప్ప, వైఎస్ ఎంపీపీలు ఆనంద్‌నాయక్, రామలక్ష్మమ్మ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

కదిరి అర్బన్: మండలపరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో గంగమ్మగుడి వీధిలో ఏర్పడ్డ గుంతలను బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా. బత్తల హరిప్రసాద్ జేసీబీతో పూడ్చించి రోడ్డు లెవెల్ చేయించారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. రాకపోకలకు గుంతలతో ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకుపోగా జేసీబీతో పని చేయించారు.

పాఠశాలలో మొక్కల పెంపకం



మొక్కలు నాటుతున్న దృశ్యం

పుట్టపర్తి: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రీన్ భారత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ చైర్మన్ శంకర్‌నారాయణ తెలిపారు. ఎంఈఓ ప్రసాద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ గ్రీన్ భారత్ సంస్థ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ సాగుతో లాభాలు

పుట్టపర్తి: డ్రాగన్ ఫ్రూట్ సాగుతో లాభాలు పొందవచ్చని ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. ఆయన బుధవారం ఉపాధి సిబ్బందితో కలిసి బుక్కపట్నం మండలం జానకంపల్లి వద్ద రైతు గౌతమ్‌రెడ్డి సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. పండ్ల తోటలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

అభివృద్ధిపై చర్చ



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ సూర్యనారాయణ

నల్లమాడ: మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి అధ్యక్షతన జరిగింది. మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు. చారుపల్లి పంచాయతీలో గతంలో వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపించారు. జగనన్న పక్కాగృహాలు త్వరితగతిన నిర్మించుకోవాలని, ఇళ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ బిల్లులు మంజూరవుతాయని అధికారులు తెలిపారు. వ్యవసాయం, తాగునీరు, రోడ్లు తదితర అంశాలపై చర్చించారు. వైస్ ఎంపీపీలు కే. సూర్యనారాయణ, ఉత్తమ్మ, ఎంపీడీఓ కొండన్న, తహసీల్దార్ దేవేంద్రనాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యానికి ప్రాధాన్యం



తలుపుల: కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సీడీపీఓ, అధికారులు



ధర్మవరంలో కిట్లు పంపిణీ చేస్తున్న సీడీపీఓ లక్ష్మి, వార్డు కౌన్సిలర్లు



నల్లమాడ: పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

- పండుగలా వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీ

ధర్మవరం అర్బన్: గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సీడీపీఓ లక్ష్మి తెలిపారు. పట్టణంలోని పలు అంగన్‌వాడీ సెక్టార్లలో బుధవారం టీహెచ్ఆర్ (టేక్ హోమ్ రేషన్) కార్యక్రమాన్ని సీడీపీఓ ఆధ్వర్యంలో ఆయా వార్డుల వైఎస్సార్‌సీపీ వార్డుల కౌన్సిలర్లు, నాయకుల సమక్షంలో ప్రారంభించారు. సీడీపీఓ లక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం సరుకులను తప్పనిసరిగా వండుకుని తినాలని సూచించారు. పీఆర్‌టీ వీధిలో కౌన్సిలర్లు కత్తె ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు కత్తె పెద్దన్న, ఉడుముల రామచంద్ర, సూపర్‌వైజర్ లతాకిరణ్, యాదవ వీధిలో కౌన్సిలర్ స్వర్ణలత, రావులచెరువు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

గాండ్లపెంట: గర్భిణులు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్త సరస్వతి అన్నారు. మండల పరిధిలోని సామాలగొంది అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ కిట్లను అందించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గోపాల్‌నాయక్, శంకర్‌నాయుడు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పుష్పావతి తదితరులున్నారు.

పోషణ కిట్ల పంపిణీ

నల్లమాడ: స్థానిక మూడో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ కొండన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ అతిథులుగా హాజరై ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కోడిగుడ్లు, బెల్లం, పంచామృతం, కర్జూర పండ్లతో కూడిన కిట్లు అందజేశారు. కార్యక్రమంలో డీలర్ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కదిరి పరిధిలో..

కదిరి టౌన్: అర్బన్ పరిధిలోని గొల్లవారి మండపం అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని కల్లంగడి వీధిలో బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్ దాదాపీర్, ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ ఇందిర, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

నల్లచెరువు: స్థానిక సచివాలయం–1 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సూపర్‌వైజర్ రఫి మున్నీషా, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం ధ్యేయం

బత్తలపల్లి: రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పని చేస్తున్నారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ అన్నారు. బుధవారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీఓ సరస్వతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీదేవి, సీహెచ్ఓ రాజశేఖర్ హాజరయ్యారు. అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలకు రెండు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు దేవమణి, లలితమ్మ, చంద్రమ్మ, కో ఆర్డినేటర్ ఓబులమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

తలుపుల: 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' కిట్లతో ఆరోగ్యంగా ఉండవచ్చని సీడీపీఓ రాధిక అన్నారు. మండల కేంద్రంలోని కోట అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' పంపిణీ కార్యక్రమాన్ని సీడీపీఓ రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ రఫినాయక్, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు గర్భిణులకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫయాజ్‌అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో వ్యాధులు దూరం

ఎన్‌పీకుంట: పౌష్టికాహారాన్ని తీసుకుంటే వ్యాధులు దూరమవుతాయని తహసీల్దార్ నరేంద్రకుమార్, సర్పంచ్ ఆంజినమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ–1 సెంటర్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నరసమ్మ ఆధ్వర్యంలో టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శోభ, మహిళా పోలీస్ లలితకళ తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపీపీ అంజలి, సీడీపీఓ కవితాదేవి తెలిపారు. బుధవారం స్థానిక సీడీపీఓ కార్యాలయంలో టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, ఎంపీడీఓ గంగావతి, ఈఓఆర్‌డీ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి..

కనగానపల్లి: మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే మహిళలు, పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తహసీల్దార్ రమాదేవి తెలిపారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం కింద గర్భిణులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ప్రశాంతి, జయంతి, సర్పంచ్ అంకె పరిమళ, పలువురు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నల్లచెరువు: మండల పరిధిలోని పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 19 నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పోస్టర్లను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఆలయ సీఈఓ రామాంజనేయులు, పాలక మండలి సభ్యులు గోవిదురెడి తదితరులు పాల్గొన్నారు.

ఓడీసీలో 30 పోలీస్ యాక్ట్

అమడగూరు: ఓడీ చెరువు మండలంలో ఈ నెల 31వ తేదీ వరకూ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్ఐ గోపి పేర్కొన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేందుకుకు అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు.

కిడ్నీ బాధిత చిన్నారికి సాయం

ముదిగుబ్బ: మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న చిన్నారి గంగా భవాని కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈ క్రమంలో బుధవారం ఉపాధ్యాయులు రూ.20 వేలను చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. పసుపుల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన పసుపుల శ్రీరామరెడ్డి కూడా రూ. 5 వేలు అందించారు. ప్రధానోపాధ్యాయుడు బషీరుద్దీన్ చిన్నారి తల్లిదండ్రులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, షాకీర్, రజనీకాంత్, శంకర్, వంశీ, రఫి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

'భారతి'కి ఆత్మీయ ట్రస్ట్ చేయూత

ధర్మవరం అర్బన్: కూలి పనిచేస్తూ ఎస్కే యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేసిన సాకే భారతికి ధర్మవరంలోని ఆత్మీయ ట్రస్ట్ రూ.65వేలు ఆర్థిక చేయూతనందించారు. బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రా రెడ్డి రూ.65 వేల చెక్కును అందించారు. యూఎస్ఏలోని టెక్సాస్‌కు చెందిన ఆత్మీయ ట్రస్ట్ డైరెక్టర్ నంగి పరమేశ్వర్‌రెడ్డి, వారి మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూర్యప్రకాష్, సభ్యులు రంజిత్‌కుమార్, స్థానిక యూటీఎఫ్ నాయకులు ఎస్‌వీవీ రమణయ్య తదితరులున్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం



చీకటిమానిపల్లిలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

తనకల్లు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చీకటిమానిపల్లి, పడమటివారిపల్లి, పెద్ద ఎద్దులోళ్లపల్లి, రెడ్డింవారిపల్లి గ్రామాలలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలల్లో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వీధుల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంటును ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన దివ్యాంగులకు ఫించన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ పూల నరసింహులు, ఎంపీటీసీ మాధవరెడ్డి, సర్పంచ్ రామాంజులమ్మ, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు శ్రీనివాసులనాయుడు, బడా నాగభూషణరెడ్డి, వెంకటరెడ్డి, గణేష్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, సంజీవ్ దేశాయి, జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే మైనార్టీలకు న్యాయం



ఎమ్మెల్యేని సత్కరిస్తున్న మైనార్టీ నాయకులు

ధర్మవరం రూరల్: సీఎం జగన్‌తోనే ముస్లింలకు న్యాయం జరుగుతుందని మైనార్టీ నాయకులు అన్నారు. బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ షంషాద్ బేగం, మైనార్టీ నాయకులు చాంద్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గజమాలతో సత్కరించారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ హయాంలో తమను విస్మరించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, మైనార్టీ నాయకులు అక్రం, సార్ ఖలీల్, జాకీర్, ముస్తాక్,వినయత్ బాషా, పట్టణ సచివాలయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నల్లమాడ: స్థానిక వైఎస్సార్ కూడలి సమీపాన గుడారంలో నివాసం ఉండే చిన్నారి స్రవంతికి వైఎస్సార్ సీపీ యువ నాయకులు టీడీ క్రిష్ణ సుమన్‌రెడ్డి బుధవారం రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు. ఇంటి నిర్మాణం కోసం తనవంతుగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, మండల మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, యువజన విభాగం మండల అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి, పోలే వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

కదిరి: సెప్టెంబర్ 9న కదిరి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.జయలక్ష్మి తెలిపారు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హత ఉంటే ఇంటికే సంక్షేమం



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటికే అందుతాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలగుండ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. కొంత మంది రైతులు తమ పొలాలకు రస్తా లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సర్వే చేసి రస్తా సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ యోగీశ్వరిదేవిని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్నభోజన పథకం, టాయిలెట్ల గురించి ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి.. చిన్నపిల్లలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి ఐసీడీఎస్ సిబ్బందితో ఎమ్మెల్యే ఆరా తీశారు. వైఎస్సార్ జగనన్న పౌష్టికాహార కిట్లను గర్భిణులకు అందజేశారు. అనంతరం మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. జల జీవన్ మిషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సౌజన్య కుమారి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మండల అగ్రి బోర్డు సలహా సంఘం చైర్మన్ మాలగుండ్లపల్లి కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, మండల కన్వీనర్ నులక రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతం

బత్తలపల్లి: తల్లిపాలు అమృతంతో సమానమని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ సీడీపీఓ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోతపాలు, పౌడర్‌పాలు జబ్బుతో కూడుకున్నవని, తల్లిపాలే శ్రేష్ఠమైనవన్నారు. అంతకు ముందు ఐసీడీఎస్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్లు చంద్రమ్మ, దేవమణి, లలితమ్మ, కోఆర్డినేటర్ ఓబులమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధక శక్తి

గాండ్లపెంట: తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహేశ్వరమారుతి అన్నారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సూపర్‌వైజర్ ఉపేంద్రారెడ్డి, ఏఎన్ఎం వరలక్ష్మీ, ఆశా లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ముదిగుబ్బ: మండల పరిధిలోని దొరిగిల్లులో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ లక్ష్మినారాయణ, రాజేంద్ర వైఎస్సార్ క్లినిక్ సీహెచ్ఓ భారతి, సూపర్ వైజర్లు భాస్కర్‌రెడ్డి, విజయకుమారి, సిబ్బంది ఉన్నారు.

'ఏ మొహంతో వస్తున్నావ్ బాబూ'

నల్లచెరువు: ఏ మొహం పెట్టుకొని కదిరి నియోజక వర్గానికి టీడీపీ అధినేత చంద్రబాబు వస్తున్నారని నల్లచెరువు ఎంపీపీ రమణారెడ్డి నిలదీశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో టీడీపీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. చంద్రబాబు హయాంలో వర్షాలు లేక రైతులు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లారని గుర్తుచేశారు. జగనన్న ప్రభుత్వం రాగానే గ్రామాల నుంచి మండల కేంద్రాల వరకూ అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి చెరువు నీటితో కళకళలాడుతుంటే టీడీపీ నాయకులు అక్కడకు విహార యాత్రలకు వస్తున్నారన్నారు. చంద్రబాబు ఎంత మభ్య పెట్టాలని చూసినా.. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ జెండా ఎగర వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు సానే హరినాథ్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మణిపూర్ మారణకాండపై నిరసన

నల్లమాడ: మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. మణిపూర్ ఘటనలపై కరపత్రాలు ప్రదర్శిస్తూ బుధవారం నల్లమాడ బస్టాండ్ కూడలిలో నిరసన తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి గోవిందు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

నల్లచెరువు: ఈఓఆర్డీగా విధులు నిర్వహిస్తూ బదిలీపై బత్తలపల్లికి వెళుతున్న దివాకర్‌ను ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణస్వామి సన్మానించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. మండల పరిపాలన అధికారి రామక్రిష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

బత్తలపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్‌లో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు బోయపాటి సూర్యనారాయణ, బండి ఆదినారాయణ, సంద్రా రామకృష్ణ, ముసలప్ప తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

తనకల్లు: చీకటిమానిపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి చేతుల మీదుగా బుధవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రామాంజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న అందరికీ ప్రవేశం కల్పించాలి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తిలో ఉన్న ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రవేశం కల్పించాలని ఎస్సీ వసతి గృహాల సలహా సంఘం సభ్యులు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో సలహా సంఘం అధ్యక్షుడు, ఎంపీపీ ఏపీ రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయ ఏఓ జిలాని, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జలధి

బత్తలపల్లి: మండలంలోని అప్రాచెరువుతో పాటు డి.చెర్లోపల్లి, కోడేకండ్ల గ్రామాల్లో పీర్ల స్వాముల జలధి కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహారెడ్డి, వెంకటరంగారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాధవరెడ్డి, శివారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోడేకండ్ల వీరనారప్ప, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలకు లైసెన్స్ తప్పనిసరి

నల్లమాడ: ఉద్యాన పంట ఉత్పత్తి, అమ్మకం జరిపే నర్సరీలకు తప్పనసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఉద్యాన అధికారి ఎస్. నవీన్‌కుమార్ సూచించారు. మండల వ్యవసాయాధికారి సుమతి, ఆర్‌బీకేల సిబ్బందితో కలిసి బుధవారం ఆయన మండలంలోని నర్సరీలను పరిశీలించారు.